విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 16, ఏప్రిల్ 2024

గుర్తుపెట్టుకో జగన్ గెలిచేది తెలుగుదేశమే..హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

విశాలాంధ్ర-నందికొట్కూరు: గుర్తుపెట్టుకో జగన్ రాష్ట్రంలో గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమే అని టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం నందికొట్కూరులో స్వర్ణాంధ్ర సాకారబస్సు యాత్రను బాలయ్య నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో బాలకృష్ణ కొత్త బస్టాండ్ నుండి పటేల్ సెంటర్ వరకు వరకు రోడ్ షో నిర్వహించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.లక్ష్మీనరసింహస్వామి తన ఇష్టదైవమని, దుష్టశిక్షణకు వెలసిన స్వామి దర్శనంతో వైసీపీ పాలన అంతానికి సైకిల్ రావాలని స్వర్ణాంధ్ర సాకార బస్సు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి టీడీపీ ఎంతో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వం మారితే ముస్లింలకు ఉన్న బీసీ-ఇ రిజర్వేషన్ రద్దు చేసారంటూ అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. టీడీపీతోనే ముస్లింలకు ఎంతో మంచి జరిగిందన్నారు.మే 13న జరగనున్న ఎన్నికలు రాష్ట్రానికి భవితకు ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఎన్నికలు ముందు రైతుకార్పొరేషన్ అమలు చేస్తామని చెప్పి విస్మరించడంతో రైతు ఆత్మహత్యలకు కారణమైనారన్నారు, విద్యుత్ ధరలు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి ప్రజలను నట్టేట ముంచిందన్నారు.పసుపుజెండాను ఆంధ్రరాష్ట్రంలో ఎగరేయాల్సిన బాధ్యత మీవంతుగా నియోజకవర్గ ప్రజలకు ఉందన్నారు. పసుపు దండు కదులుతుంటే తాడేపల్లిలో జగన్ గుండెదడ దడ కొట్టుకుంటుందని నందికొట్కూరు పట్టణ ప్రజలకు అరాచకం కావాలా ? సంక్షేమ పాలనా అభివృద్ధి కావాలా? మీరే తెలుసుకోండి అని అన్నారు. వైసీపీ రూ.1600 కోట్ల ప్రభుత్వ ధనంతో రాష్ట్రంలో ఓట్ల కోసం సిద్ధం సిద్ధమని ప్రజాధనం వృధా చేస్తున్నారనీ, వైయస్ జగన్ అమ్మను చెల్లిని తరిమి రౌడీలకు రక్షణ కల్పిస్తున్నారనీ. యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నమ్మపలికి నేడు మోసం చేయడం జరిగిందని ఆగ్రహంవ్యక్తం చేశారు. అధి కారం చేపట్టిన వారానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమ లు చేస్తానని నమ్మబలికి నిండా మోసం చేశారని ఎద్దేవా చేశారు. నాఎస్సీలు.. నా మైనార్టీలు.. నా బీసీలు అని అబద్ధపు మాటలు చెప్పి మోసం చేసిన ఘనత జగన్‌దేనన్నారు. ముస్లిం మైనార్టీలకు టీడీపీఅధికారం ఉన్నప్పుడు ఉండే ఆదరణ, నంద మూరి తారక రామారావుకి మైనార్టీలు అంటే ఎంతో ఎనలేని ప్రేమ మైనార్టీలకు దేశంలోనే మొట్టమొదటిసారిగా సంక్షేమ కార్పొరేషన్లో ప్రారంభించి ఆదుకున్న ఘనత ఎన్టీఆర్‌దే నని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపొంది.. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్‌తో పాటు నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టిన పథకాలు

కూడా తూచా తప్పకుండా అమలు చేస్తామని గట్టిగా హామీ ఇచ్చారు. రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరం దుతుందంటే నందికొట్కూరు నుంచి అందుతుందని చేతులు జోడించి దండం పెట్టారు.రాష్ట్రంలో బాబు పాలనలో రోడ్లు, కాలువలు, మహిళలకు ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలి పించి చంద్రబాబును సీఎంచేసుకోవాలని బాలకృష్ణ నియోజక వర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం నంద్యాల అసెంబ్లీ ఇన్చార్జి మాండ్ శివానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయ సూర్య, నియోజకవర్గ ప్రజల సమీకరణతో ముగిసింది.

కాంగ్రెస్ పార్టీలో 60 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: స్థానిక 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి సమక్షంలో 60 కుటుంబాలు వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు అసెంబ్లీ నియోజకవర్గ గోపవరం గోకుల కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కాంగ్రెస్ కార్యకర్త ఆంజనేయయులుగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారందరికీ గోకుల్ కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి జనాదరణ రోజురోజుకూ పెరుగుతోందని,అందుకే పార్టీలో చేరికలు జోరుగా సాగుతున్నాయని అన్నారు. నంద్యాల పట్టణంలోని తోట లైన్, బాల్కొండ హాల్, అంటికోట, నెరవాటి బాల సుబ్బయ్య తోట లో ప్రచారం పూర్తయ్యిందని తెలిపారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, వెళ్లిన ప్రతిచోటా ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో నంద్యాలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

నేడు సీపీఐ జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్ : నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీ ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తెలిపారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో భాగంగా సాయిబాబా నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈసమావేశానికి సీపీఐ రాష్ట్ర స హాయ కార్యదర్శి, జిల్లా ఇన్చార్జి ముప్పాల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లా సమితి సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉపాధిహామీ అవకతవకలపై ఏపీడీ విచారణ

విశాలాంధ్ర-వెలుగోడు : మండలం లోని అబ్దుల్లా పురం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల్లో అవకతవకలున్నాయని సర్పంచు నాగలక్ష్మమ్మ జిల్లా కలెక్టరు, ప్రాజెక్టు డైరెక్టర్ కు శనివారం ఫిర్యాదు చేయగా, సోమవారం ఏపీడీ అన్వర్‌బేగ్ కూలీలను విచారణ చేశారు. జంబులమ్మ ఆలయం వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకెళ్లి పనిచేసే కూలీలతో మాట్లాడారు.కూలీలకు మస్టర్‌వేయడం లేదని, పనికిరాకపోయినా హాజరు వేయడం జరుగుతుందని తెలిపారు. ఫీల్డ్‌అసిస్టెంట్ కమతం సురేష్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని, మేటీల పద్ధతి లేకుండా వైసీపీ కార్యకర్తల ద్వారా మస్టర్ వేయడం జరుగుతుందని వివరించారు. నాయకులు వచ్చి రాజకీయం చేస్తున్నారని, గ్రామంలో లేని పేర్లు, ఆపరేషన్ చేయుంచుకున్న వారి పేర్లు, ఇంటి దగ్గర ఉండి పనికిరాని పేర్లు ఉన్నాయని వెల్లడించారు.వైసీపీ మద్దతు దారులు పనికి రాక పోయినా హాజరు వేస్తున్నారని, లేకుంటే లేదని ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో ఏపీవో మల్లికార్జున సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకండి

విశాలాంధ్ర-చాగలమర్రి: ఎండ వేడిమిని దృష్టిలో పెట్టుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేయుచున్న ఉపాధి హామీ కూలీలు పని వేళలు పాటించాలని ఎన్ ఆర్‌ఈజీఎస్ అంబుడ్స్ మెన్ సురేంద్ర కుమార్ అన్నారు. సోమవారం చాగలమర్రి మండలం పెద్ద బోధనం గ్రామంలో ఉపాధి హామీ పథకం లో పనిచేయుచున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబుడ్స్ మెన్ సురేంద్ర కుమార్ మాట్లాడుతూ44 డిగ్రీల ఎండ వేడిమి ప్రస్తుతం ఉన్నందున ఉపాధి హామీ కూలీలు ఉదయం 5.30 గంటలకు పనికి వచ్చి, 10 గంటలకు ఇంటికి వెళ్లాలని సూచించారు. చేసే పనుల్లో నాణ్యత లోపించకుండా చేయాలన్నారు నాణ్యతతో పని చేస్తే చేసిన పనికి రూ.300కు పైగా వేతనం వస్తుందన్నారు. పనులలో నాణ్యతగా చేయాలని సూచించారు.ఉపాధి పనులకు వచ్చే కూలీలు కూడా ఎండవేడి కాకుండా కనీస అవసరాలను ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట ఏపీవో నిర్మల టెక్నికల్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, క్షేత్రస్థాయి సహాయకులు సత్యరాజు తదితరులు ఉన్నారు.

వైసీపీ అభ్యర్థులను మరోమారు ఆశీర్వదించండి

విశాలాంధ్ర-చాగలమర్రి: వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలనుగెలిపించాలని గంగుల సారికారెడ్డి కోరారు. సోమవారం మండలం లోని మల్లెవేములలో గంగుల సారికారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నియోజకవర్గ ఎమ్మెల్యే,నంద్యాల ఎంపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు, సర్పంచు సరోజమ్మ, జడ్‌పిటిసి లక్ష్మీదేవి,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రమణ,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,వైసీపీ నాయకులు జ్యోతిరెడ్డి, సింగిల్ విండోఅధ్యక్షుడు దస్తగిరి, జగదీశ్వరరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మల్లారెడ్డి, స్వామిరెడ్డి, బాబుల్‌రెడ్డి, దస్తగిరి రెడ్డి, లక్ష్మిరెడ్డి, రమణారెడ్డిలు పాల్గొన్నారు.

జగన్ డ్రామాలకు భయపడే ప్రసక్తే లేదు

ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దికేర కైలాస్

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : జగన్ డ్రామాలకు భయపడే ప్రసక్తి లేదని ఎస్సీ ఎస్టీ సెల్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు మద్దికేర కైలాస్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోడి కత్తి డ్రామా ఆడావు నాకు ఏపీ పోలీసుల మీద నమ్మకం లేదు అన్నావు. మరి ప్రభుత్వం నీది, ముఖ్యమంత్రివి నువ్వు, నీ ప్రభుత్వంలో కరెంటు పోతే నిన్ను ఎవడో చీకట్లో గులక రాయితోకొడితే చంద్రబాబుపై నిందలు వేస్తావా, సొంతం మీ బాబాయిని బాత్రూంలో గొడ్డలితో నరికి చంపించి, నారావారి రక్త చరిత్ర అని మీ సాక్షి పేపర్లో రాయిస్తావా... ఇక పై నీఆగడాలు, అక్రమాలు, నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరూ ఏకమై త్వరలో జరగబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం మనీ పేర్కొన్నారు.నీకు భయం పుట్టి ఈ దొంగ నాటకాలకు తెరలేపావు. ఇకపై నిన్ను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని ఆయన ఆరోపించారు.రౌడీయిజాన్ని,గూండా ఇజాన్ని ప్రోత్సహించే నాయకుడు చంద్రబాబు నాయుడు కాదని రాష్ట్ర ప్రజలందరికి తెలిసునని ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సూరబోయిన పుల్లయ్య, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హాఖికా మహొత్సవానికి హాజరైన శిల్పా కార్తీక్‌రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని వడ్ల రామాపురం గ్రామానికి

చెందిన షేక్ హుస్సేన్ సాహెబ్ మనవడి, మన వరాలు హాఖికా మహొత్సవ కార్యక్రమానికి శిల్పా కార్తీక్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు వైసీపీ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,వడ్ల రామాపురం గ్రామం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వసంతోత్సవంతో ముగిసిన శ్రీ చౌడేశ్వరి మాత బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-బనగానపల్లె: నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని ప్రముఖ శక్తి స్వరూపిణి శ్రీ చౌడేశ్వరి మాత బ్రహ్మోత్సవాలు సోమవారం వసంతోత్సవ కార్యక్రమంతో ముగిశాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కోడ్ నిబంధనలు పాటిస్తూ ఈ నెల 9 నుంచి వరుసగా 7 రోజుల పాటు అమ్మవారి రాయబారాది, జ్యోతి, రథోత్సవ, వసంతోత్సవ ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిగాయి. సోమవారం వసంతోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 8 గంటలకు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ అలయం నుంచి శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాలను అమ్మవారి ఆలయానికి తెచ్చి అక్కడ నుంచి అమ్మవారి ఉత్సవ మూర్తిని తీసుకుని ఆలయ కార్య నిర్వహణ అధికారి కామేశ్వరమ్మ కుటుంబీకులు, ఆలయ పూజారులు, సిబ్బంది ఊరేగింపుగా రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం నిర్వహించారు.జి కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు రంగులు చల్లుకుంటూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న కోనేరులో అమ్మవార్ల విగ్రహానికి చక్రస్నానం చేయించి ఆలయంలోకి చేర్చారు. దీంతో ఉగాది పర్వదినాన ప్రారంభమై 7 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగిన చౌడేశ్వరీదేవి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఉత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కార్యనిర్వణ అధికారి కామేశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ శిక్షణ పొందండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: పోలింగ్ విధులపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సంపూర్ణ శిక్షణ పొంది పూర్తి అవగాహన తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో పోలింగ్ విధుల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు క్లాస్ రూమ్ తరహాలో శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఈ నేపథ్యంలో జిల్లాకలెక్టర్ బనగానపల్లి నియోజకవర్గంలోని జూనియర్ కాలేజీ, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని వైపివిఎం ఉన్నత పాఠశాలల్లో జరిగిన శిక్షణా కార్యక్రమాలకు హాజరై పోలింగ్ అధికారులకు దిశా నిర్దేశంచేశారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి నంద్యాలలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో నంద్యాల అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని పోలింగ్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ సమర్థవంతమైన పోలింగ్ నిర్వహణ కోసం పీవోలు, ఏపీఓలకు కేటాయించిన విధులపై పూర్తిస్థాయి శిక్షణపొంది అవగాహనకలిగి ఉండాలన్నారు. ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల కమిషన్ నిబంధనలు తు.చ తప్పక పాటిస్తూ విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధుల నిర్వహణలో పీవోలు, ఏపీవోల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణా కార్యక్రమంలో అందించే ప్రతిఅంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణ పొందడంతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ మాన్యువల్ ను పూర్తిగా చదివి చెక్ లిస్ట్ ప్రకారం అవగాహన తెచ్చుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5.30 కే మాక్ పోల్ నిర్వహించాలన్నారు. మాక్ పోల్ పూర్తి అయిన వెంటనే వివి ప్యాట్ లను ఖాళీ చేయడంతో పాటు ఈవిఎంలను రీసెట్ చేసిన తరువాతనే పోలింగ్ ను ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ రిపోర్ట్, పిఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా అన్నిట్లో ఒకే విధమైన వివరాలతో నింపాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అభివృద్ధి,సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించండి -ఎమ్మెల్యే కాటసాని

విశాలాంధ్ర-అవుకు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని కాశీపురం, చనుగొండ్ల, సుంకేసుల గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ఒక్క చనగుండ్ల సచివాలయ పరిధిలోనే సంక్షేమ పథకాల ద్వారా రూ. 9.54 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సుంకేసుల-ఆకుమల్ల, రెడ్డిపల్లి-కాశీపురం, సుంకేసుల-చనుగొండ్ల వరకు రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాల రూపు రేఖలను మారాయన్నారు.ఈఎన్నికల్లో బరిలో నిలిచిన తమను అత్యధిక మెజార్టీతో గెలి పించి తద్వారా మరింత సంక్షేమాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, అయ్యపురెడ్డి, రవీంద్రారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, సుంకేసుల ఉపసర్పంచ్ పార్థసారథిరెడ్డి, చిన్న తులసిరెడ్డి, జేసీ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, మెట్టుపల్లి ఉపసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, చిన్నకంబగిరిస్వామి, రామాపురం రామారావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీడీపీ ఎప్పటికీ దాడుల సంస్కృతిని ప్రోత్సహించదు -భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ దాడుల సంస్కృతిని ప్రోత్సహించదని.. ముఖ్యమంత్రిపై దాడి జరిగిన ఘటనలో వైసిపి నాయకులు టీడీపీపై నిందలు వేయడం మానుకోవాలని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు మాజీమంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య సంఘటనపై ఎన్నిసార్లు మాటలు మార్చారో అందరికీ తెలుసన్నారు. ఒకసారి గుండెపోటు అని, ఒకసారి కాలుజారి కింద పడి చనిపోయారని, మరొకసారి హత్య చేశారని చెప్పడం జరిగిందన్నారు. హత్యయత్నం, దాడీ ఘటనలు మంచిది కాదని అందరం ఖండిస్తున్నామన్నారు. రాయి దాడి డ్రామాలను ప్రజలు నమ్మరని, ఇది కూడా కోడి కత్తి డ్రామేనని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. గతంలో ఎన్నికలు జరిగిన సమయంలో.. ప్రస్తుతం సీఎం వైయస్ జగన్‌పై దాడి జరగడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు టీడీపీ ఖండిస్తున్నప్పటికీ వైసీపీ నాయకులు ఆదాడి సంఘటనకు టీడీపీ వారే బాధ్యులు అని చెప్పడం సరికాదన్నారు. రాయి దాడి జరిగిన ఘటన పది నిమిషాల్లోనే టిడిపి చేయించిందని ఫ్ల కార్డులు, ఫ్లెక్సీలు తయారుచేసి వైసీపీ వారు ధర్నా చేయడం జరిగిందన్నారు. వైయస్ వివేకనంద రెడ్డి హత్య విషయంలో చంద్రబాబు ప్రమేయముందని నాడు అన్నారని.. ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారని మీ ప్రభుత్వం, మీ డీజీపీ, మీ పోలీసులే ఉన్నారని నిఘ ఏమైందని ప్రశ్నించారు. నేను సీఎంను ఎర్రగుంట్ల సభలో కలుస్తానంటేనే పోలీసులు అడ్డుకున్నారని అలాంటిది రాయితో సీఎంపై దాడి జరుగడం నిఘా వ్యవస్థ లోపం అన్నారు. ప్రజా సమస్యలపై కొవ్వొత్తులు పట్టుకొని నిరసన చెయ్యరు కానీ తమ నాయకుని పై దాడి జరిగిందని కొవ్వొత్తులు పట్టుకుని నిరసనలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైసిపి నాయకులు మీస్థాయిని దిగజార్చుకోవద్దని ఆమె హితవు పలికారు.

అభ్యర్థుల సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర -శిరివెళ్ల : మండల పరిధిలోని గోవిందపల్లిలో నంద్యాల ఎంపీ అభ్యర్థి కోచా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సమయంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారికి వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని మరియు జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మోహన్ రెడ్డి శిరివెళ్ల మండలం వైసీపీ ఇ న్చార్జి ఇందూరి ప్రతాపరెడ్డి తదితర నాయకులు సాదరంగా ఆహ్వానించారు .పి కొండయ్య పి చిన్న లింగయ్య బాల సుబ్బరాయుడు మోహన్ భరత్ సుధాకర్ రమేష్ మరియు 150 మంద చేరడం వల్ల ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల నాని మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మే నెల 13వ ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థిగా గంగుల నాని ,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డి గారికి ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోకి వచ్చిన నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి ఈ ఎమ్మెల్యే గంగుల విజయేంద్ర రెడ్డికి ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డికి డైరీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డికి గంగుల విజయసింహారెడ్డికి మన స్వాగతం పలికారు.

మరో అవకాశమివ్వండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం..!

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు గిరినాథ్ సెంటర్, 14వ వార్డు సరస్వతినగర్ల కౌన్సిలర్స్ అనూష, విమలమ్మ,వార్డు ఇన్చార్జ్‌లు సాయిరాంరెడ్డి, సోమశేఖర్ రెడ్డిలఆధ్వర్యంలోఎమ్మెల్యే శిల్పా సతీమణి నాగినిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడు జరగనంత అభివృద్ధి వైసీపీ ఎమ్మెల్యే శిల్పా రవి చేశారన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పంపించి వారి ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రభుత్వం ద్వారా వ్యాక్సిన్ అందించాన్నారు. వైసీపీ అభ్యర్థులుగా మరోమారు ఎమ్మెల్యే శిల్పారవి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని మీ మంచి మనసుతో ఆశీర్వదించాలని కోరారు.

వైసీపీని వీడి టీడీపీలోకి గౌస్‌లాజం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి మరో కౌన్సిలర్ షాకిచ్చారు. సోమవారం మధ్యాహ్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడా రాజశేఖరరెడ్డి, మాజీ బైరెడ్డి రాజశేఖరరెడ్డిల సమక్షంలో మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ గౌస్‌లాజం, రైతు సంఘం నాయకులు టపాల లియాఖత్ అలీ, మోమిన్ సలీం, మోమిన్ మున్నా తదితరుల ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నాయకులు ఇరువురు పార్టీ కండువాలు వేసిపార్టీలోకి ఆహ్వానించారు. 35 ఏళుగా కాంగ్రెస్, వైసీపీలో ఉన్నా తాము ఎమ్మెల్యే శిల్పా వ్యవహార శైలి నచ్చక, నియోజక వర్గ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారానికి విశేష ఆదరణ

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక బాలాజీ కాంప్లెక్స్, ములన్‌పేట..12వ ఇంచార్జ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ మజీద్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సి ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, పోచ జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వార్డుప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మంచి చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గడపకు అందించి పూర్తి చేశామని, మరిన్ని పథకాలు అందించడానికి మేము సిద్ధమన్నారు.అందుకు మీరు ఓటుతో వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించడానికి మీరంతా సిద్ధం కావాలన్నారు.

ఎన్నికలకు సన్నద్ధం కావాలి-గంగుల

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా నాయకులు,కార్యకర్తలు ఇప్పటి నుండే సన్నద్ధం కావాలని రాష్ట్ర జల వనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కోటకందుకూరు, పాత కందుకూరు, చింతకొమ్మదిన్నె గ్రామాల్లో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే నాని ఎంతో అభివృద్ధి చేశారని.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే నానిని మరోసారి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి రాఘవేంద్రారెడ్డి, రాచంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

టీడీపీని వీడి వైసీపీలో చేరిక: చింత కొమ్మదిన్నే గ్రామానికి చెందిన కొందరు గంగుల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గంగుల కండువా కప్పి ఆహ్వానించారు.

వైసీపీ నుండి భారీగా టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: మండలపరిధిలోని సిద్దాపురం గ్రామానికి చెందిన ఇరుగడిండ్ల ఏడు కొండల, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, నాగమ్మ, తొలిశమ్మతో పాటు అధికార వైసీపీని వీడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. నల్లకాలవకు చెందిన తొలి ఓటర్లు సృజన్, రఘు, సుధాకర్, మల్లయ్య,రాజు, ప్రతాప్,సుబ్బయ్య, దేవిడ్లు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కృష్ణాపురం చెందిన వైసీపీ నాయకులు మాభాష బుడ్డా చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పుకున్నారు. వనమాల పుల్లయ్య, వాలంటరీ నాగేంద్రలు సైతం కండువాలు వేసుకొని పార్టీలో చేరారు. కొత్త రామాపురంలోనూ నాయూనేని రమేష్, షాబోలు, పెద్ద లింగస్వామి, వినోద్ కుమార్ నాయక్,గద్దల సురేష్ బాబు, రామాంజనేయులు తో పాటు 30 కుటుంబాలు బుడ్డ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కండువాలు వేసుకుని పార్టీలో చేరారు.

మూడు కేజీల వెండి స్వాధీనం

విశాలాంధ్ర-రుద్రవరం: వాహనాల తనిఖీలో భాగంగా మూడు కేజీల బరువు గల వెండిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలం లోని రెడ్డిపల్లి మెట్ట సమీపం లోని పెట్రోల్ బంకు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా షేక్ అబ్దుల్లా అనే అతను చాగలమర్రి నుండి స్కూటీ వాహనంపై వస్తుండగా సోదా చేయడంతో అతని స్కూటీ వాహనంలో 45 జతల వెండి కాళ్ళ పట్టీలు గుర్తించడం జరిగిందని, వాటి బరువు మూడు కేజీల 150 గ్రాములు గల ఈ వెండి పట్టీలకు ఎలాంటి బిల్లులు చూపనందున స్వాధీనం చేసుకున్న వెండి మొత్తాన్ని ట్రెజరీ అధికారులకు అప్పగించడం జరిగింన్నారు. తనిఖీలో పోలీసు సిబ్బంది లక్ష్మయ్య ఉన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 16, ఏప్రిల్ 2024

జగనన్న కాలనీ సొగసు చూడతరమా..

- ఖర్చు చేసింది కోట్లలో
- పని మాత్రం వందల్లో
- పక్కదారి పట్టిన ఇల్లు నిర్మాణ సామగ్రి

విశాలాంధ్ర – చిప్పగిరి: రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కాదు ఒక గ్రామాన్ని నిర్మిస్తామని ప్రతి గ్రామంలో జగనన్న కాలనీ పేరుతో నిరుపేదలకు ఇంటి పట్టా తో పాటు ఇల్లు నిర్మిస్తామని నవరత్నాల్లో భాగంగా ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండల పరిధిలోని నంచర్ల గ్రామం నందు జగనన్న కాలనీలో దాదాపు 80 మంది లబ్ధిదారులకు ఇచ్చే విధంగా ప్లాట్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సగానికి సగం 40 మందికి మాత్రమే జగనన్న పథకం కింద పట్టాలు పంపిణీ చేశారు. పట్టాలు పొందిన లబ్ధిదారులు 39 మంది గృహ నిర్మాణ పనులు ప్రారంభించారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రూ. కోట్లలో నిధులు విడుదల చేయగా ఇదే అదునుగా భావించిన ఒక ప్రజాప్రతినిధి చేతివాటం చూపిస్తూ ఇండ్లు నిర్మాణం కొరకు అందించిన సిమెంటు, ఇసుక, స్టీల్ ను పక్కదారి పట్టించి ఒక్క ఇంటిని కూడా పూర్తి చేయకుండా 27 గృహ నిర్మాణాలను బేస్ మట్టంతోను, 12 రూఫ్ లెవెల్ తోను నిలిచిన నంచర్ల జగనన్న కాలనీ సొగసు చూడతరమా అనే విధంగా సంబంధిత అధికారులకు దర్శనం ఇస్తూ లబ్ధిదారుల ఆశలు నిరాశ పరిచారని లబ్ధి దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 39 గృహ నిర్మాణ పనుల కోసం సిమెంటు, ఇ సుక, స్టీల్ సామాగ్రిని లబ్ధిదారులు మంజూరు చేశారు. బేస్ మట్టం పూర్తి చేసిన లబ్ధిదారులకు రూ. 46 వేలు చొప్పున 27 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 79 లక్షల 4 వేలు, రూఫ్ లెవెల్ వరకు నిర్మించిన 12 మంది లబ్ధిదారులకు రూ.68 వేలు చొప్పున రూ 8 లక్షల 16 వేలు, మొత్తం రూ 2 కోట్ల 58 వేలు లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కోట్లలో నిధులు విడుదల చేసినప్పటికీ నంచర్ల జగనన్న కాలనీలో మాత్రం ఒక్క ఇల్లు పూర్తి కాకపోవడం విచారకరమని లబ్ధిదారులు వాపోతున్నారు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు జగనన్న కాలనీలో మంజూరైన ఇండ్లను పూర్తి చేసి పక్కా ఇల్లు సౌకర్యం కల్పించాలని లబ్ధిదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రామచంద్రయ్య గెలుపుకు కృషి చేయాలి

విశాలాంధ్ర–పత్తికొండ: ఇండియా కూటమి బలపరు స్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య గెలుపుకు కృషి చేయాలని సీపీఐ జాతీయ పూర్వపు ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కుమారుడు సురవరం కపిల్ పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండలో జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాట పటిమ నాయకుడు రామ చంద్రయ్య గెలుపుకు కార్యకర్తలకు కృషి చేయాలన్నారు. సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామ చంద్రయ్య గెలుపుకు సోషల్ మీడియాలో ప్రచారం చేపట్టే అంశంపై విద్యార్థి, యువజన సంఘాల నాయ కులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు శ్రీనివాసులు, కారుమంచి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న, సాబీర్, జిల్లా ఉపాధ్యక్షులు శరత్, అల్తాఫ్, శ్రీకాంత్, మోహన్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును సీఎం చేసుకుందాం : తిక్కారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : నారా చంద్రబాబునాయుడు సీఎం చేసుకునేందుకు టీడీపీ లోని ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు పీ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఆయన నూతన అధ్యక్షుడుగా పదవీబాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తిక్కారెడ్డికి ఎమ్మెల్సీ బీటీ నాయుడు, టీడీపీ రాష్ట్రనాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అభినందించారు. టీడీపీ కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకేపోగు ప్రభాకర్, టీడీపీ కర్నూలు అభ్యర్థి టీజీ భారత్, టీడీపీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, సోమిశెట్టి నవీన్, జగదీష్‌గౌడ్,భట్టు, 17వ వార్డు కార్పొరేటర్ క్లైపా పద్మలతారెడ్డి ఉన్నారు.

టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శిగా తుగ్గలి నాగేంద్ర

విశాలాంధ్ర – పత్తికొండ : నియోజకవర్గం తుగ్గలి మండలంలో టీడీపీ నాయకుడు బడుగు బలహీన వర్గం కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి ప్రజల కోసం ప్రభుత్వం కోసం సొంతంగా స్థలాలు కొని ఉచితంగా పంపిణీ చేసిన తుగ్గలి దానకర్ణుడు తుగ్గలి నాగేంద్రకు టీడీపీ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికైనం దుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తుగ్గలి నాగేంద్ర గతంలో శాలివాహన ఫెడరేషన్ చెర్మెన్‌గా పని చేసిన సంగతి అందరికీ తెలిసిందే. టీడీపీలో మరిన్ని పదవులు పొంది నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ప్రజలు కోరారు.

అభివృద్ధిని కొనసాగిద్దాం: వైసీపీ

విశాలాంధ్ర – కౌతాళం రూరల్ : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కొనసాగించేందుకు రాబోయే ఎన్నికలలో వైసీపీకి మద్దతు తెలపాలని వైసీపీ మండల నాయకులు సీనియర్ నాయకులు వీరసేనారెడ్డి, మహేందర్ రెడ్డి, ఎంపీపీ అమరేష్, మండల కన్వీనర్ ప్రహల్లాద చారి, ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్ మరియు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు గిరిజమ్మ, ప్రియాంక, అనూష కోరారు. సోమవారం మండల పరిధిలోని కామవరం, చిరుతపల్లి, మల్లన్న హట్టి తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మద్దతు కోరారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగన్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. పల్లారు మరేగౌడ్, హాల్వి చెన్నప్ప, అవతారం, తిక్కయ్య, సుబ్బరాజు, వడ్డేరాముడు, భీమేష్ పాల్గొన్నారు.

మైనార్టీ సెక్రటరీగా ఎస్ఎం బాష నియామకం

విశాలాంధ్ర– సి బెళగల్ : కోడుమూరు నియోజకవర్గం వైసీపీ మైనార్టీ సెక్రటరీగా ఎస్ఎం బాషను నియ మించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా మైనార్టీ విభాగ కమిటీలో కోడుమూరు నియోజకవర్గ మైనార్టీ సెక్రటరీగా ఎస్ఎం భాషను నియమించడంతో ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిక, సహకరించిన కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, నాయకుల, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

కేవీఆర్ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

విశాలాంధ్ర – కర్నూలు : కేవీఆర్ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమం సోమవారం జరిగిందని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ యూనివర్సిటీ వీసీ డీవీఆర్ సాయి గోపాల్, రిజిస్టర్ డి శ్రీనివాసులు వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఈ రోజుల్లో కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణకు ఆరోగ్యం కొరకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతిరోజు క్రమం తప్పకుండా అభ్యాసం చేయాలన్నారు. కార్య క్రమంలో కేవీఆర్ కళాశాల ప్రిన్సి పాల్ వీవీఎస్ కుమార్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ బి.దేవికారాణి, అనం తరం బెల్టులు సాధించిన విద్యార్థినిలకు బ్లాక్ బెల్ట్ లను సర్టిఫికెట్లను అందజేశారు. కళాశాల అధ్యా పకులు డాక్టర్ ఎ.వెన్నెల మేడం, టి.సునీత, ఎ.జయలక్ష్మి, పి.మౌనిక, 8 మంది విద్యార్థినీలు బ్లాక్ బెల్ట్ సాధించారని, ఎం.పూజిత, వి.నందిని, జి.అఖిల, పి.పూజిత, డి.హుస్సేన్ బి,కె.లక్ష్మీ దేవి, ఎం.ప్రేమలత, బ్లూబెల్ట్ జి.పూజితలు సాధించారని మాస్టర్ తెలిపారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరిన పలు కుటుంబాలు

విశాలాంధ్ర – మంత్రాలయం : మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో టీడీపీకి షాక్ తగిలింది. మాధవరం గ్రామానికి చెందిన రాజశేఖర్, వినోద్, అయ్యప్ప, బాగుడొ, నాగరాజు, గురవయ్య, భీమ, గిరీ, వీరేష్, నాగరాజుతో పాటు పలు కుటుంబాలు టీడీపీ నుంచి వైలోకి చేరారు. పార్టీలోకి చేరిన నాయకులు, కార్యకర్తలు టీటీడీ పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, వైసీపీ మండల ఇన్‌చార్జ్ సీవీ విశ్వనాథ్ రెడ్డి, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లోకి చేరిన వారందరూ టీడీపీ సభ్యత్వంకు రాజీనామా చేసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి గెలుపుకు తమ వంతు కృషి చేస్తామని వై.సీతారామిరెడ్డి హామీ ఇచ్చారు.

కర్నాటక మద్యం స్వాధీనం

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామ సమీపంలో ఉన్న నాల్గవ మైలు రాయి వద్ద అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం 10 బాక్సులను పట్టుకున్నట్లు ఎస్ఐ మహేష్ కుమార్ సోమవారం తెలిపారు. ఈ ఘటనలో మొట్రు ఈరన్నపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు, నిందుతుడికి కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ.60 వేలు ఉంటుందని ఎస్ఐ వెల్లడించారు.

లతీఫ్ లవ్వాలి దర్గా నందు ప్రత్యేక ప్రార్థన

విశాలాంధ్ర – కర్నూలు జిల్లా పరిషత్ : నగరంలోని పదవ వార్డులో గల లతీఫ్ లవ్వాలి దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్ మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ముస్లిం సోదరులతో జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని, పేదల కోసం ఐదేళ్లు ఎంతో సేవలు అందించారంటూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అందరూ ఇంతియాజ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మద్దయ్య, కార్పొరేటర్లు క్రాంతి కుమార్, రాజు, దర్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.

17న శ్రీ సీతారాముల కళ్యాణ రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – తుగ్గలి: ఈ నెల 17న బుధవారం రోజున శ్రీసీతారాముల కళ్యాణం, రథోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామ పెద్దలు సీతారాముల కళ్యాణం, రథోత్సవానికి సంబంధించి ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లలో భాగంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ 16న మంగళ వారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు నవగ్రహ పూజ, రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తారని వారు తెలియజేశారు. 17న బుధవారం ఉదయం 9 గంటలకు ప్రతాపరెడ్డి ఇంటి నుండి తీసుకొని వచ్చిన కలశస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి, మధ్యాహ్నం 11:30 గంటలకు తుగ్గలి నాగేంద్ర దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. సాయంకాలం 3 గంటలకు వీఆర్వో కిష్టారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, 5 గంటలకు గ్రామ పెద్దల, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల రథోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నామినేషన్ ప్రక్రియకు పగడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర– కర్నూలు సిటీ : సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కర్నూలు నియోజక అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ తేజ చెప్పారు. ఈ క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన ఆదేశాల ప్రకారం 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ సోమవారం కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయ పాత కౌన్సిల్ హాల్‌లో నామినేషన్ల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవ్ తేజ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ హెల్ప్ డెస్క్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థుల సహా యార్థం హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామని. ఈ కేంద్రంలో నామినేషన్ల పత్రాలను అందుబాటులో ఉంచామని, అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించే ప్రక్రియలో ఏవైనా సందేహాలుంటే సహాయ కేంద్రం ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.

హౌసింగ్ ఉపాధి పనుల రికార్డులు పరిశీలన

విశాలాంధ్ర –గోనెగండ్ల : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం హౌసింగ్ పీడీ ఎం సిద్ధలింగమూర్తి హౌసింగ్ డీఈ ఎస్వీ ప్రసాద్‌తో కలిసి ఎన్ఆర్ఈజీఎస్ అధికార సిబ్బందితో సమావేశమై హౌసింగ్ ఉపాధి హామీ 90 రోజుల పనుల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో సోనీ బాయ్‌తో కలిసి గోనెగండ్ల గ్రామ హౌసింగ్ జగనన్న కాలనీ పనుల మౌలిక వసతుల గూర్చి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న హౌసింగ్ కాలనీలకు పీఎంఈవై క్రింద జిల్లాలో 40,400 ఇళ్లను మంజూరు చేసింది. వీటిలో బిల్డింగ్ బేస్ లెవల్ 6619 ఇల్లు, బిసి 275, టెన్త్ లెవెల్ బీమ్ 699, గ్రూప్ లెవెల్ 1950 కాగా, ఆర్‌సి లెవెల్ 3793 కాగా, పూర్తయిన ఇల్లు 17034 అయినట్టు తెలిపారు. ప్రతి ఇంటికి 90 రోజుల ఉపాధి పని దినాలను కల్పిస్తూ అదనంగా రూ.27వేలను లబ్ధిదారునికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చేసింది. నిర్మాణ పనులు చేసుకొనుటకు 90 రోజుల పనులు రెండు విడుదలగా మంజూరు చేస్తూ 50 రోజులను ఒక విడత మంజూరు, 40 రోజులను మరో విడతగా పని మంజూరు చేసేందుకు వీలు కల్పించింది.

బాలకృష్ణ స్వర్ణాంధ్ర సాకార యాత్రకు బ్రహ్మరథం

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర సాకార యాత్ర పేరుతో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేపట్టిన రోడ్ షోలకు జనం బ్రహ్మరథం పట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు, కర్నూలులో రోడ్ షో అడుగడుగునా హారతులు పడుతూ, బాణసంచా పేలుస్తూ, జై బాలయ్యా అంటూ కూటమి శ్రేణులు, అభిమానులు, ప్రజలు కేరింతలు కొట్టారు. మూడో రోజు సోమవారం అమ్మవారి శాల నుంచి పూల బజార్,కింగ్ మార్కెట్ మీదిగా కొండారెడ్డి బురుజు వరకు సాగిన రోడ్ షోలో బాలయ్య అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, జనసైనికులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం కర్నూలు నగరం కొండారెడ్డి బురుజు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజు, అసెంబ్లీ అభ్యర్థి టీజీ భరత్‌తో కలిసి బాలకృష్ణ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు తూచాతప్పకుండా అమలు చేశాయన్నారు. పేరు మార్చారే తప్పా ఏ పథకాన్ని ఆపలేదన్నారు. రానున్న ఎన్నికలు రాష్ట్ర భవిష్యతకు సంబంధించిన విషయం అనేది ప్రజలు గమనించాలన్నారు. ఐదేళ్ల జగన పాలనలో ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగాలు ఇవ్వ లేదన్నారు. ఆ మేరకు యువతకు సమా ధానం చెప్పడానికి నీవు సిద్ధమా జగన్ అని సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ నిధులు ఏమయ్యాయో చెప్పేందుకు సిద్ధమా అని నిలదీశారు. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి కావాలో, అరాచకం కావాలో ఆలోచించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జగన రాక్షస రాజ్యం కావాలో, చంద్రబాబు రామ రాజ్యం కావాలో మీరే తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన, బీజేపీ నాయకులు, జనసేన జిల్లా అధ్యక్షులు హర్షద్, ఎంపీ టిజి వెంకటేష్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మీనాక్షినాయుడు, రాష్ట్ర నాయకులు బీటీ నాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన

విశాలాంధ్ర –ఆస్పరి : గడపగడపకు సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని వైసీపీ జిల్లా కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, పార్లమెంటు అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, జెడ్పీటీసీ దొరబాబు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, స్థానిక నాయకులు బాణసంచా పేల్చి, చాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల తలరాతలు మార్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు వారి మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించు కున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా పార్లమెంటు అభ్యర్థి బీవై రామయ్యను ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరుపాక్షిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వైసీపీ తాలూకా నాయకులు శశికళ, కృష్ణమోహన్, జెసిఎస్ జిల్లా కన్వీనర్ సురేంద్ర రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్‌లు సౌమ్యారెడ్డి, కేశవరెడ్డి, ఆస్పరి, దేవనకొండ జెడ్పీటీసీలు దొరబాబు, కిట్టు, ఆస్పరి, చిప్పిగిరి మండల కన్వీనర్లు పెద్దయ్య, మారయ్య, జెసిఎస్ మండల కన్వీనర్ బసవరాజు, సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ రాధాక్రిష్ణ, సీనియర్ నాయకులు దత్తారెడ్డి, లక్ష్మీనారాయణ, పాండు, తిమ్మప్ప, ప్రకాష్, నరసింహులు, మనోహర్ రెడ్డి, మునిస్వామి, రాజశేఖర్ నాయుడు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగన్న, బాలరాజు, మల్లేష్, ఉలితప్ప, వార్డు సభ్యులు అలీభాష పాల్గొన్నారు.

బీసీవై పార్టీలో యువకులు చేరిక

విశాలాంధ్ర–పత్తికొండ: తుగ్గలి మండలం ఎద్దుల దొడ్డి గ్రామానికి చెందిన 35 మంది యువకులు సోమవారం పత్తికొండలో బీసీవై పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భం గా పత్తికొండ నియోజకవర్గం బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర్లు యాదవ్ యువకులకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బీసీవై పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తాము అధికారంలోకి వస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించాలని, తన గుర్తు చెరకు రైతు గుర్తుపై తమ అమ్యులైన ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీసీవై నాయకులు పక్కీ రప్ప, నరేష్ యాదవ్, సత్తార్ వలి, చెన్నకేశవులు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానుల నుంచి అపరాధ రుసుము వసూలు

విశాలాంధ్ర – కర్నూలు జిల్లా పరిషత్ : జిల్లా గనుల శాఖ అధికారులు ఈ నెల 3న ఒంగోలు జిల్లా గుడివాడ నుంచి కర్ణాటకు అక్రమంగా రవాణా అవుతున్న గ్రానైట్ స్లాబ్ బండల లారీని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ జి రాజశేఖర్ తెలిపారు. వీటిని స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగిందని, లారీకి సంబంధించిన యజమాని నుండి రూ.3.20 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసి, వారికి లారీని అప్పజెప్పడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు అక్రమంగా తరలిస్తున్న గ్రానైడ్ స్లాబ్ బండలా లారీని పట్టుకోవడం జరిగిందని, వీరి వద్ద నుంచి సైతం రూ.3.20 లక్షలు అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని, మొత్తము రూ.6.40 లక్షల అపరాధ రుసుము వసూలు చేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

నేమకల్లులో చలివేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర – చిప్పగిరి: మండల పరిధిలోని నేమకల్లు గ్రామం నందు ఎండలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల సౌకర్యార్థం చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందని నేమకల్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలన్న అన్నారు. సోమవారం చిప్పగిరి మండల పరిధిలోని నేమకల్లు గ్రామమునందు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లి పనులు చేసుకుని వచ్చే సమయంలో చలివేంద్రం చాలా ఉపయోగపడుతుందని, అంతేకాకుండా ఈనెల 17న శ్రీరామనవమి పండగ సందర్భంగా గ్రామములో జరిగే రథోత్సవ కార్యక్రమం ను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్



విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : వేసవి సెలవుల్లో కూడా కళాశాలలు నిర్వహిస్తున్న కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్ చేశారు. సోమవారం గిరి ప్రసాద్ నగర్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటికే ఇంటర్ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎండల తీవ్రత ఎక్కువైన ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు సెలవులను మంజూరు చేసిందని, బైపీసీ, సీఈసీ, ఎంపీసీ, స్పెషల్ గ్రూప్స్ పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ, చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతూ రెండో శనివారం, ఆదివారాలతోపాటు వేసవికాల సెలవులను పక్కనపెట్టి కళాశాల నిర్వహిస్తున్నారు. వాటిపై చర్యలు చేపట్టడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఆర్ఐవో పూర్తిగా విఫలమయ్యారని, అలాంటి కళాశాలలపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముందస్తు అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వేలకు వేలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల తోటే వారి కళాశాలలో స్కూళ్ల కరపత్రాలను పంపిణీ చేస్తూ వారిని పని కూలీలగా వాడుకుంటూ ఉన్నారన్నారు. అలాంటి కళాశాలలో పాఠశాలలను వెంటనే వాటి గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోతే జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ముందస్తు అడ్మిషన్లను అడ్డుకోకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి.అశోక్ నగర నాయకులు గిరి, చిన్న, సూరి, శ్రీను, మెహబూబ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా ఈసారి చంద్రబాబును సీఎం చేసేందుకు సిద్ధం..

విశాలాంధ్ర – తుగ్గలి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని రాతన మనోహర్ చౌదరి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని రాతన గ్రామంలో జయహో బీసీ 5వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాతన మనోహర్ చౌదరి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాలకు 175 ఎమ్మెల్యే స్థానాల్లో వైసీపీ తప్పక విజయం సాధిస్తుందని చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులను దగా చేయడమే కాక నిలువునా ముంచారని ఎద్దేవాచేశారు. ముఖ్యంగా మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి టీడీపీ ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని, ఎక్కడికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ కొత్త కొత్త కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎన్నికల ప్రచారంకి వెళుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని, దీనిని వైసీపీ జీర్ణించుకోలేకపోతుందన్నారు. అనంతరం మహిళా అధ్యక్షురాలు ఈరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తే వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట్రాముడు, కొమ్ము వెంకటేశ్వర్లు, తిరుపాల్ నాయుడు, వెంకటస్వామి, చంద్రశేఖర్ యాదవ్, లాయర్ మైరాముడు, ఈశ్వరయ్య, సత్యప్రకాష్, వెంకట్రాముడు, మధుబాబు, మోహన్, రవి, రావుల విజయ్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హెల్పర్స్‌గా విధులు నిర్వహించాలనుకున్న వారి పేర్లు నమోదు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : పోలింగ్ రోజున హెల్పర్స్‌గా విధులు నిర్వహించాలనుకున్న ఎన్‌సీసీ, మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు వారి పేర్లను వారం రోజుల లోపల నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా ఎన్ సీసీ మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్‌ల నందు హెల్పర్లుగా విధులు నిర్వహించాలనుకున్న ఎన్‌సీసీ మాజీ సైనికు ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు వారి పేర్లను వారం రోజు లోపల సమర్పించాలన్నారు. ఎన్సీసీ, విద్యార్థి సంఘాల వారు ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వారుగా ఉండాలని 15-16 ఏళ్ల వయసు గల వారై ఉండాలని కలెక్టర్ తెలియజేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ వారిని వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. నమోదైన పేర్లను పోలీస్ శాఖ వారి ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత హెల్పర్స్ ను పోలింగ్ సిబ్బందితో పాటు తీసుకొని వెళ్లడంతో పాటు భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. నడవలేని ఓటర్లను హెల్పర్స్ వీల్ చైర్ ద్వారా తీసుకురావాల్సి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులకు సహాయకారిగా ఉండవలసి ఉంటుందన్నారు. విధులు నిర్వహించే హెల్పర్స్ కు పారితోషకం కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మధుసూదన్ రావు, ఎన్నికల సూపరిండెంట్ మురళి, సైనిక వెల్ఫేర్ అధికారి, ఎన్‌సీసీ, మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీతో అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు-జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్రంలోనే మొట్టమొదటిదిగా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా జి.సృజన అన్నారు. సోమవారం బి.క్యాంప్ క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వివిధ నిధుల నుండి ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణలో అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ను జిల్లా కలెక్టర్ డా జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా అందరికీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. దృష్టి లోపం ఉన్న వారికైనా, ఫిజికల్లీ చాలెంజ్డ్ వారికైనా చదువుకునే పుస్తకాల నుండి, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల నుండి, సాహిత్య పుస్తకాల నుండి మిగిలిన వారిలాగే జ్ఞానం పొందాలన్న మంచి సంకల్పంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి డిజిటల్ లైబ్రరీలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా పుస్తకాలను ఆడియో రూపంలో విని చదువుకోవచ్చుననే విషయం గురించి తెలుసుకోవడం ఇది మొదటిసారని కలెక్టర్ తెలిపారు. మనం ఇతరుల కంటే ఎందులో కూడా తక్కువ కాదనే భావన కల్పించుట కొరకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే విధంగా ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషపడుతున్నానని కలెక్టర్ అన్నారు. ఇటువంటి వాటిని ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం కోసం తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా చాలామందికి ఈ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని కలెక్టర్ తెలిపారు.వివిధ రకాల దివ్యాంగులకు కొత్త సాఫ్ట్వేర్‌లు, కొత్త వ్యవస్థలు ఏవైనా ఉన్నా వాటి గురించి తెలుసుకొని ఎవరికి ఎవరికైతే అవసరమో, ఎన్ని రకాల అవసరాలు ఉన్నాయో వాళ్ళందరికీ కూడా ఏం చేయగలుగుతామో తప్పకుండా చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.తొలుత అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ లోని కిబో ఎక్స్ఎస్, ఎల్ఈఎక్స్ ఎయిర్ అనే పరికరాలను పరిశీలిస్తూ వాటిని ఏ విధంగా ఉపయోగించాలి, ఆడియో ఔట్పుట్ ఏ విధంగా వస్తుంది తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం డిజిటల్ లైబ్రరీ కు అవసరమయ్యే 6 కంప్యూటర్లను కూడా అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, సిపిఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్ప రాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘవయ్య, విశ్వనాథ్ రెడ్డి, కిబో పరికరం శిక్షకుడు తనూజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-బనగానపల్లె : పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న బనగానపల్లె పట్టణం కొండపేటకు చెందిన వైసీపీ మాజీ ఎంపీటీసీ రహీమ్ నైక్, మరియు ఇతర నాయకులు అబ్దుల్ యునుస్ నైక్, జానీ బాషా, మాబాషా, నూర్ బాషా, మాలి, సాధక్, కార్పెంటర్ అల్లాహ్ బకాష్, మ గ్బు ల్ బాషా, మహమ్మద్ అలి, రసూల్, మాహుస్సేన్, వలి, హుస్సేన్ బాషా, మాలి బాషా, చాన్ బాషా, మాబాషా, గులాం రసూల్, మహబూబ్ బాషా, సుధాకర్, హుసన్ వలి, షేక్ మాలిక్ బాషా, తదితర 45 కుటుంబాలు, సంజామల మండలం బొందలదీన్నే గ్రామానికి చెందిన 40 కుటుంబాల వైసీపీ కార్యకర్తలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో వెనకబడిపోయింది మనమందరం కలిసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి గా చేసుకోని ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా టీడీపీ లో చేరిన ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి శ్రేణులు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

రోజుకో పార్టీ తగదు- జడ్పీటీసీ రాజ్‌కుమార్

విశాలాంధ్ర-డోన్ రూరల్: రోజుకో పార్టీ మారడం తగదని జడ్పీటీసీ రాజ్ కుమార్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారం ఎక్కడుంటే అక్కడికి వాలిపోయే స్వార్థపూరిత నాయకులను ఎన్నికలలో ఎన్నుకోకుండా బుద్ధి చెప్పాలని తెలిపారు. మండలంలోని కమలాపురం సర్పంచ్ అర్జున్ రెడ్డి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి మారిపోయి తన సొంత వ్యాపారాలను చక్కదిద్దుకుంటున్నారని, వ్యక్తిగత లాభాలకు పార్టీ మారుతూ ప్రస్తుతం ఉన్న పార్టీ నాయకులపై అభియోగాలు మోపడం తగదని సూచించారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సొంత నిధులు ఉపయోగించినట్లు చెప్పడం అవాస్తవమని ఆయన చేసిన లక్షల ఖర్చు ఎవరికోసమో ప్రజలకు తెలుసని తెలిపారు. నీ వ్యాపారాలకు బుగ్గన సాయం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, కమలాపురం వైసీపీ నాయకులు బుగ్గన జయచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రుడు, సోమేశ్ యాదవ్, నరసింహారెడ్డి, రామదుర్గం సర్పంచ్ కురువ నాగన్న వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా బడేసా సాహెబ్ నెల ఉరుసు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు మహాత్మ బడేసాస్వాముల వారి నెల ఉరుసు మహోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులు ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంజిహళ్లి మహాత్మా బడేసా సాహెబ్ పీఠాధిపతులు సయ్యద్ చిన్న ముద్దు గోల్ మాట్లాడుతూ బడే సాహెబ్ తాత ఉరుసు మహోత్సవం సందర్భంగా ఎద్దుల బలప్రదర్శన, బడే సాహెబ్ తాతజీవిత చరిత్ర, భజన గీతాలు, భజన పోటీలు తదితర పోటీలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. గంజిహళ్లి బడేసాహెబ్‌కి ప్రత్యేక ప్రార్థనలు, బుట్ట ప్రతులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోలు రాముడు, మండల వైసీపీ నాయకులు టీకే బందేనావాజ్, డాక్టర్ బంద, మహేశ్వర రెడ్డి, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు: ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్ని కలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ తెలిపారు. ఆయన సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలు సోమవారం పరిశీలించారు.ఇందులోభాగంగా కర్నూలు తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలైనా గార్గేయపురం గ్రామం, పి.రుద్రవరం గ్రామాలను సందర్శించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలుకా ఎస్సై ఎసీ పీరయ్య, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి కౌన్సిలర్

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది, ఆపార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ ఆఫ్రోజ్ జహా, సీనియర్ నాయకుడు బిర్వేల్ రహీమాన్, అబ్దుల్ రసూల్, బాలాజీ సింగ్, కలీం, కోట్ల మల్లీశ్వరి, సీతమ్మ బాయి, స్వాతి బాయి తదితరులతో పాటు 50 కుటుంబాలు సోమవారం మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజన్న కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో పేద ముస్లిం మైనార్టీలకు గౌరవం లేదని, కేవలం భజన పరులకు మాత్రమే పెత్తనం చెలయిస్తారని అన్నారు. వార్డుల్లో కౌన్సిలర్లకు, మహిళ అయినటువంటి మున్సిపల్ చైర్మన్ కు సైతం సరైన గౌరవం ఇవ్వని అహంకార నాయకుడు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అని అన్నారు. ఐదేళ్లలో మున్సిపాలిటీ లో ఏఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని అన్నారు. మళ్ళీ ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలి అంటే టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

టీడీపీలోకి వైసీపీ ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్ బాష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నియోజకవర్గంలోని దొర్నిపాడు మండలం క్రిష్టిపాడు గ్రామ ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్ బాష తో పాటు మరో 20 కుటుంబాలు టిడిపిలో చేరారు. సోమవారం భూమా నివాసంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవరాం దంపతుల సమక్షంలో ఎంపీటీసీ కట్టుబడి మహబూబ్ బాష మరియు కుటుంబ సభ్యులు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా భూమా అఖిలప్రియ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వారు ఒక నిబద్ధత ఉన్నవారు అని అందరికీ తెలుసు అని వైసిపి వారిలాగా బలవంతంగా కండువాలు వేసుకోవడం లేదని ఆమె విమర్శించారు. టిడిపిని నమ్మి మనస్ఫూర్తిగా తమ వద్దకు వస్తున్నారని ఆమె అన్నారు. మీ పరిపాలన నచ్చక టిడిపిలోకి చేరుతున్నారని ఈ ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి వాళ్లు ఏమి చేశారో అందరికీ తెలుసు అన్నారు. వైసీపీ నాయకులు డబ్బులు సంపాదించుకున్నారని వారిని నమ్మిన వారిని మాత్రం మోసం చేశారని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకుందామని ఆళ్లగడ్డలో తెదేపాను గెలిపించుకొని ఆయనకు కానుకగా ఇస్తామని భూమా అఖిలప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ సీపీ శ్రీనివాస రెడ్డి, భూమా వీరభద్రారెడ్డి, రుద్రవరం టిడిపి నాయకులు గంగుల పృథ్వీరాజ్ కుమార్‌రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమా అఖిలప్రియకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల కేంద్రం లో ని ఆర్యవైశ్య కాలనీకి చెందినటువంటి ప్రముఖ పొలిటీషియన్ ఇండిపెండెంట్ కార్పొరేటర్ ఖండి శ్యామ్ సుందర్ లాల్, ఆనంద్ గురుజీ ఇతర ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన భూమా అఖిలప్రియ కు గజమాలలు వేస్తూ బంతి పూల వర్షం కురిపిస్తూ ఆర్యవైశ్యులు తమ నివాసాలకు ఆహ్వానంపలికారు.శ్యాం సుందర్ లాల్ ఆధ్వర్యంలో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ ఇంటింటికి తిరుగుతూ సూపర్-6 పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మండల టీడీపీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, సూరా రామ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సమక్షంలో అహ్మద్ హుస్సేన్ వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్రమాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్ వైయస్ఆర్‌సీపీ గూటికి చేరారు. కేసరపల్లి పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డ, కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ ఆధ్వర్యంలో అహ్మద్ హుస్సేన్ తన అనుచరులతో కలిసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీ అఫీసియల్ స్పోక్స్ పర్సన్ ముస్తాఫా మొమిన్, కర్నూలు జిల్లా తాలిమీ బోర్డు అధ్యక్షుడు ముఫ్తీ నూర్ మహమ్మద్, మహమ్మద్ ఇలియాస్‌లు వైయస్ఆర్‌సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు విజయం సిద్ధించాలని, ఎలాంటి ఆటంకాలు రాకూడదని ముఫ్తీ నూర్ మహమ్మద్ దువా చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మూకుమ్మడిగా వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-పెద్దకడబూరు: మండల పరిధిలోని నౌలేకల్, మేకడోన,పెద్దకడబూరు గ్రామాల్లో వాలంటీర్లుసోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. నౌలేకల్‌లో నలుగురు, మేకడోన లో ఏడుగురు, పెద్దకడబూరులో సచివాలయ -1లో ఏడుగురు, సచివాలయ-2లో 12 మంది చొప్పున వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. తమ సేవలపై మొదటి నుంచి ప్రతిపక్ష పార్టీలు అనుచిత వాక్యలు, ఎన్నికల కోడ్ సాకుతో ప్రభుత్వ సేవలకు దూరం చేయడంతోనే రాజీనామా చేస్తున్నట్లు వాలంటీర్లు తెలిపారు.

గోనెగండ్ల : మండలంలో సోమ వారం 40 మంది వాలంటీర్లు రాజీనామా

చేశారు.గోనెగండ్లలో ఏడుగురు అల్వాలలో 13 మంది ఎర్ర బాదులో 8 మంది కున్నూరులో 12 మంది మొత్తం 40 మంది గ్రామ వాలంటీర్లు వ్యక్తిగత కారణాల వలన తాము వాలంటీర్ల విధుల నుంచి వైదొలగుతు న్నట్లు రాజీనామా లేఖను రాసి ఎంపీడీవో సోనీ బాయికి అందజేశారు.

వెలుగోడు : వెలుగోడు మండలం లో మరో 41 మంది వలింటీర్లు సోమవారం రాజీనామా లు చేశారని ఎంపిడిఓ శ్రీనివాస రెడ్డి తెలిపారు. అబ్దుల్లా పురం వాలింటిర్లు 10 మంది , గుంతకందాల 8 మంది , వెలుగోడు సచివాలయం 1నుంచి 4 , 2 నుంచి 1, 3నుంచి 9మంది , 5 నుంచి 9 మంది రాజీనామా

లు చేసిన వారు ఉన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కి తోడుగా ఉంటామని అన్నారు.

కొలిమిగుండ్ల : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన101 మంది వాలంటీర్లు రాజీనామా బాట పట్టారు.ఆయా గ్రామాల నుండి వాలంటీర్లు మూకుమ్మడిగా ఎంపీడీవో కార్యాలయానికి తరలివచ్చి రాజీనామా పత్రాలను ఎంపీడీవో సాయి కృష్ణకు సోమవారం అందించారు. 50 కుటుంబాలకు ప్రభుత్వ సేవలు,పథకాలను అందించేందుకు ఒక వాలంటీర్ ను ప్రభుత్వం నియమించి గౌరవేతనం అందిస్తున్నది. సేవలకు గుడ్ బై చెబుతూ రాజీనామా చేశారు. మండలంలో మొత్తం 267 మంది వాలంటీర్లు ఉండగా కొన్ని రోజుల కిందట కొంతమంది వాలంటీర్లు రాజీనామా చేయగా నేడు భారీ సంఖ్యలో రాజీనామా చేశారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-బనగానపల్లె : మండలం పరిధిలోని మీరాపురం గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి,లక్ష్మాభి వారి కుమార్తె షేక్ సెమినాబి కొన్ని రోజుల కిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకులు బత్తుల నారాయణరెడ్డి వారి నివాసానికెళ్లి షేక్ రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర-చాగలమర్రి : మండల పరిధిలోని ముత్యాలపాడులో ఎస్పీజీ ఎయిడెడ్ హైస్కూల్ లో పనిచేస్తున్న సుగుణపాల్ (57) అనే ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన రెండు రోజులుగా అస్వస్థకు గురై చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన మృతి పట్ల హెచ్ఎం నళిని ప్రియదర్శిని,సహచర ఉపాధ్యాయులు సంతాపాన్ని వ్యక్తపరిచారు. సుగుణపాల్ విద్యార్థులతో ఉపాధ్యాయులతో స్నేహశీలిగా మెలిగే వ్యక్తిని ఆయన మృతి పాఠశాలకే తీరని లోటని వారు తెలిపారు.

ఇంటింటి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న వైసీపీ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : వైసీపీ నేతలు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పెద్దకడబూరు మండలంలో దూసుకుపోతున్నారు. సోమవారం పెద్దకడబూరు మండలంలోని తారాపురం గ్రామంలో వైసీపీ సీనియర్ నేత భీమ్ సేనరావు కౌశిక్ ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, రఘురామ్, రామాంజనేయులు, గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలని, మంత్రాలయంలో నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని, ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తర్వాత మోసం చేసే నైజం చంద్రబాబుది అని ప్రజలకు చెప్పారు. వైసీపీకే ఓటు వేస్తామని అవ్వాతాతలు వైసీపీ నేతలకు హామీ ఇచ్చారు. టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు పుట్టుకొస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బజారి, రామిరెడ్డి, వన్నూర్ స్వామి, నాగప్ప, ప్రసాద్, యోగేంద్ర, సుధాకర్, ఆనందు, లోకయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అభ్యర్థుల సమక్షంలో వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని గోవిందపల్లిలో నం ద్యాల ఎంపీ అభ్యర్థి కోచా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సమయంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారికి వైఎస్ఆర్ పార్టీ కండువా కప్పి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని మరియు జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్మో హన్ రెడ్డి శిరివెళ్ల మండలం వైసీపీ ఇ న్చార్జి ఇందూరి ప్రతాపరెడ్డి తదితర నాయకులు సాదరంగా ఆహ్వానించారు .పి కొండయ్య పి చిన్న లింగయ్య బాల సుబ్బరాయుడు మోహన్ భరత్ సుధాకర్ రమేష్ మరియు 150 మంద చేరడం వల్ల ఈ సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల నాని మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. మే నెల 13వ ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థిగా గంగుల నాని ,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డి గారికి ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోకి వచ్చిన నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి ఈ ఎమ్మెల్యే గంగుల విజయేంద్ర రెడ్డికి ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డికి డైరీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డికి గంగుల విజయసింహారెడ్డికి మన స్వాగతం పలికారు.